క్లుప్తంగా

రాజేంద్రనాథ్ కుటుంబానికి ఆర్థికసాయం



త్రివేణికి చెక్కు అందిస్తున్న పీడీ నరసయ్య

అమరాపురం: హాలుకూరు గ్రామానికి చెందిన రాజేంద్రనాథ్‌రెడ్డి కుటుంబానికి వైకేపీ సిబ్బంది ఆర్థికసాయం అందించారు. రాజేంద్రనాథ్ రెడ్డి వైకేపీ సీసీగా విధులు నిర్వర్తిస్తూ గత నెలలో అనారోగ్యంతో మృతి చెందిన విషయం విదితమే. దీంతో శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలోని వైకేపీ సిబ్బంది ఒకరోజు వేతనాన్ని మృతుడి కుటుంబానికి ఇవ్వాలని నిర్ణయించారు. ఈమేరకు గురువారం రూ.6,07,960 చెక్కును వైకేపీ పీడీ నరసయ్య మృతుడి భార్య త్రివేణికి అందజేశారు.

ఓటు నమోదు తప్పనిసరి



మాట్లాడుతున్న అధికారులు

హిందూపురం టౌన్: 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదుకు భారత ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించిందని సాధారణ ఎన్నికల నోడల్ అధికారి, సిరికల్చర్ ఏడీ సురేష్ కుమార్, ఎంఈఓ గంగప్ప సూచించారు. గురువారం స్థానిక సప్తగిరి కళాశాలలో ఓటరు నమోదుపై అవగాహన సదస్సు నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఓటుహక్కు వజ్రాయుధంతో సమానమన్నారు. ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు ఈశ్వర్‌రెడ్డి, ఎంబీఏ ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

తాళికెరలో 'వై ఏపీ నీడ్స్ జగన్'



తాళికెరలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

గుడిబండ: మోరుబాగల్, తాళికెర గ్రామ సచివాలయాల్లో గురువారం సర్పంచ్ రంగస్వామి అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ డీఎల్ యంజారెగౌడ్, సింగిల్‌విండో అధ్యక్షుడు చంద్ర, వైస్ సర్పంచ్ రామప్ప, సచివాలయ కన్వీనర్లు, నాయకులు రఘు, శివన్న తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ విజేత 'అన్ను థండర్స్'



విజేత జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న దృశ్యం

సోమందేపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని మాజీ సర్పంచ్ రమాకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నెల రోజులుగా జరుగుతున్న క్రికెట్ టోర్నీ గురువారం ముగిసింది. ఫైనల్ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన థలా ఎలెవెన్స్ 16 ఓవర్లలో 78 పరుగులు చేయగా.. పెనుకొండకు చెందిన అన్ను థండర్స్ ఆరు వికెట్లు కోల్పోయి 79 పరుగులు చేసింది. గెలుపొందిన జట్టుకు రూ.లక్ష నగదు, రన్నర్స్ జట్టుకు రూ.50 వేలు చొప్పున బహుమతి అందజేశారు. కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ పొగాకు రామచంద్ర కౌన్సిలర్ సుధాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ వెంకట నారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వృద్ధుడి మృతి



పెనుకొండ రూరల్: పట్టణంలోని ఆర్టీసీ డిపో ఎదురుగా గురువారం అనారోగ్య కారణాలతో వృద్ధుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. అనారోగ్య కారణాలతో 70 ఏళ్ల వయస్సు ఉన్న ఓ వృద్ధుడు మృతి చెందడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆచూకీ తెలిసిన వారు పెనుకొండ పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని సూచించారు.

ప్రజారోగ్యానికి పెద్దపీట

పరిగి: మండల కేంద్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా హిందూపురం ఎంహెచ్‌ఈడబ్ల్యూ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతపురం కిమ్స్ సవేరా ఆసుపత్రి, కడప పుష్పగిరి కంటి ఆసుపత్రి వైద్యులచే గుండె సంబంధిత వ్యాధులకు ఉచితంగా ఈసీజీ, 2డీ ఎకో, కంటి వైద్య చికిత్సలతో పాటూ జనరల్ వైద్య పరీక్షలు చేశారు. 30 మందిని శస్త్ర చికిత్సలకు రెఫర్ చేశామన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నరసింహమూర్తి, సర్పంచ్ లక్ష్మీదేవి, జిల్లా బీసీ

సంక్షేమ సారథి జగనన్న

• ఘనంగా వైఎస్ జగన్ పుట్టినరోజు వేడుకలు



హిందూపురం: వలంటీర్లకు దుస్తులు పంపిణీ చేస్తున్న హిందూపురం సమన్వయకర్త టీఎన్.దీపిక. నాయకురాలు చౌళూరు మధుమతిరెడ్డి



పెనుకొండలో అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ

హిందూపురం: సంక్షేమ పథకాల సారధి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని హిందూపురం నియోజకవర్గ సమన్వయకర్త టిఎన్. దీపిక అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పుట్టినరోజు సందర్భంగా సమన్వయకర్త ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని పాత బీపీఎల్ షో రూం వద్ద జగనన్న భారీ కటౌట్ ఏర్పాటు చేసి ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, వలంటీర్లు, భారీ జనవాహినీ సమక్షంలో కేక్ కటింగ్ చేసిన అనంతరం పట్టన బీ బ్లాక్ కన్వీనర్ వాటర్ నరేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వలంటీర్లకు దుస్తులను పంపిణీ చేశారు. అలాగే ఏబ్లాక్ కన్వీనర్ సీపీసీ సాధిక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. తర్వాత స్థానిక జిల్లా ప్రభుత్వాస్పత్రిలో బాలింతలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అనంతరం సేవా మందిరం సమీపంలో ఉన్న ప్రభుత్వ అంధ బాలికల వసతి గృహంలోని విద్యార్థులకు స్వెట్టర్లు, స్వీట్లతోపాటు 500 గుడ్లు పంపిణీ అందజేశారు. అలాగే ఆర్టీసీ బస్టాండ్ వద్ద మున్సిపల్ వైస్‌చైర్మన్ జబీవుల్లా ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించి అన్నదానం చేపట్టారు. దీపిక మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల ఆశాజ్యోతి సంక్షేమ సారథిని మరోసారి ఆశీర్వదించాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో నియోజకవర్గ నాయకుడు గుడ్డంపల్లి వేణు రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘని, వైఎస్సార్‌సీపీ నాయకురాలు చౌళూరు మధుమతిరెడ్డి, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ జనార్ధన్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జబీవుల్లా, ఎంపీపీ రత్నమ్మ, మార్కెట్‌యార్డు వైస్‌చైర్మన్ మహేంద్రరెడ్డి, నక్కలపల్లి శ్రీరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే హిందూపురం మండలం కిరికెర గ్రామ పంచాయతీ వీవర్స్ కాలనీలో గ్రామ నడిబొడ్డున నూతనంగా ఏర్పాటు చేసిన వైఎస్సార్‌సీపీ పార్టీ జెండాను నియోజకవర్గ సమన్వయకర్త టీఎన్ దీపిక ఆవిష్కరించారు. అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 51వ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేశారు. సర్పంచ్ భాగ్యమూర్తి, ఎంపీటీసీలు ధనుంజయరెడ్డి, కవిత, మంజునాథ్, మండల కన్వీనర్ రాము తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం: రాష్ట్రంలో ప్రతిఇంటికీ సంక్షేమ లబ్ధి చేకూర్చిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రజలందరూ ఆశీర్వదిస్తున్నారని ఏపీ ఆగ్రోస్ చైర్మన్ నవీన్‌నిశ్చల్ అన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానిక అంబేడ్కర్ సర్కిల్ వద్ద పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. హిందూ, ముస్లిం, క్రిస్టియన్ మతగురువులు జగనన్నకు ఆశీర్వచనాలు అందింపజేసి సుదీర్ఘ కాలం సీఎంగా కొనసాగాలని దీవెనలు అందించారు. అనంతరం భారీకేకును కట్ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు. అలాగే రైల్వేస్టేషన్ వద్ద ఉన్న కోల్డ్‌స్టోరేజ్‌లో మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఎం జన్మదిన వేడుకలు నిర్వహించారు.



రొద్దంలో నినాదాలు చేస్తున్న కార్యకర్తలు



గోరంట్లలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

మాలధారులకు అన్నదానం

హిందూపురం: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని వైఎస్సార్‌సీపీ నాయకుడు కట్లాబాషా ఆధ్వర్యంలో సోమవారం స్థానిక బెంగళూరు రోడ్డులోని అయ్యప్ప స్వామి ఆలయంలో చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్‌చైర్మన్ జబీవుల్లా, మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్‌రెడ్డి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప అన్నదాన సత్రంలో పడి పూజలు చేసి, మాలధారులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు రమేష్‌కుమార్, రవితాగూర్, తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని మిట్టమీదిపల్లిలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకురాలు చౌళూరు మధుమతిరెడ్డి, ఎంపీపీ రత్నమ్మ, వైస్ ఎంపీపీ రామాంజి పాల్గొన్నారు.

లేపాక్షి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. పార్టీ మండల కన్వీనర్ నారాయణస్వామి, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాస రెడ్డి, వైస్ ఎంపీపీలు అంజినరెడ్డి, నీలావతి తదితరులు పాల్గొన్నారు. అలాగే బస్టాండు ఆవరణంలో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం రాత్రి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు.

చిలమత్తూరు: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఎంపీపీ పురుషోత్తమరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. పార్టీ మండల కన్వీనర్ ప్రభాకర్‌రెడ్డి, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

మడకశిర: పట్టణంలో గురువారం ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. వైఎస్సార్ సర్కిల్‌లో పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, భారీ కేక్ కట్ చేశారు. ఆతర్వాత స్థానిక ఏరియా ఆస్పత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, వైస్ చైర్‌పర్సన్ వెంకటలక్ష్మమ్మ, ఎంపీపీ కవిత, జెడ్పీటీసీ సరోజమ్మ ,పట్టణాధ్యక్షుడు పుట్టకామప్ప, మండల కన్వీనర్ రామిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్లు విక్రమ్, నాగేంద్ర, డైరెక్టర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి వైసీ గోవర్ధన్‌రెడ్డి స్వగృహంలో కేక్ కట్ చేశారు. వైఎస్సార్ విగ్రహం వద్ద 98 డీఎస్సీ ఉపాధ్యాయులు సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



అగళిలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



హిందూపురం: అంబేద్కర్ సర్కిల్ వద్ద కేక్ కట్ చేస్తున్న ఆగ్రోస్ చైర్మన్ నవీన్‌నిశ్చల్



హిందూపురం: అయ్యప్పస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్‌రెడ్డి



లేపాక్షిలో కేక్ కట్ చేస్తున్న నాయకులు, కార్యకర్తలు



చిలమత్తూరు: వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద..



అన్నదానం నిర్వహిస్తున్న వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ నళిని తదితరులు

ముఖ్యమంత్రి జగన్‌కు అండగా ఉండాలి

పెనుకొండ: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కలకాలం చల్లగా ఉండాలని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ ఆకాక్షించారు. పట్టణంలోని మడకశిర సర్కిల్‌లో కేక్ కట్ చేశారు. అనంతరం అక్కడి నుంచి సర్వజనాసుపత్రికి చేరుకుని రోగులకు పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమసమాజ స్థాపనకు ముఖ్యమంత్రి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఆయనతోనే రాష్ట్రం ప్రగతిపథంలో నడుస్తోందన్నారు. నేడు టీడీపీ పచ్చ నాయకులు, జనసేన, పచ్చపత్రికలు జగన్‌కు వ్యతిరేకంగా ఎన్నో కుట్రలు చేస్తున్నారని అలాంటి కుట్రలకు కాలరాసే శక్తి జగనన్నకు భగవంతుడు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో పట్టణ, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్లు బోయ నరసింహ, నాగలూరు బాబు, నగర పంచాయితీ చైర్మన్ ఉమర్‌ఫారూక్ ఖాన్, వైస్ చైర్మన్ సునీల్, జెడ్పీటీసీ గుట్టూరు శ్రీరాములు, ఎంపీపీ గీత, ముఖ్య నాయకులు రామ్మోహన్‌రెడ్డి, మాజీ కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి, మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు శ్రీనివాసులు, కౌన్సిలర్‌లు రఘునాథరెడ్డి, తయూబ్, రామాంజినేయులు, భాస్కర్‌నాయక్ పాల్గొన్నారు. అలాగే మాజీ ఎమ్మెల్యే రమణారెడ్డి సోదరి సానే ఉమారాణి తన కార్యాలయంలో కేక్ కట్ చేశారు. కార్యాలయలో ఆవరణంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.

సోమందేపల్లి: వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర నారాయణ పేర్కొన్నారు. మండల కేంద్రంలో జగన్ బర్త్ డే సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అలాగే స్థానిక వైఎస్సార్ సర్కిల్ వద్ద రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ పొగాకు రామచంద్ర, గంగాదేవి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆయా కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, మాజీ కన్వీనర్ వెంకటరత్నం, జెడ్పీటీసీ అశోక్, సింగిల్‌విండో చైర్మెన్లు ఆదినారాయణరెడ్డి, కొల్లప్ప, కో-ఆప్షన్ సభ్యులు రఫీక్, ఇమామ్ వలీ, నరసింహమూర్తి, ఎంపీటీసీ ఈశ్వరయ్య, ఎస్టీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గజేంద్ర, ఈశ్వర్, సేవాదళ్ జిల్లా చైర్మన్ వేణు పాల్గొన్నారు.

పరిగి: మండల కేంద్రంలోని వైఎస్సార్ సర్కిల్‌లో జరిగిన కార్యక్రమంలో మండల కన్వీనర్ నరసింహమూర్తి, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి ప్రభాకర్, జెడ్పీటీసీ శ్రీరామప్ప, కాణిపాకం ఆలయ ట్రస్టు మాజీ డైరెక్టర్ మారుతీస్వామి, కో-ఆప్షన్ మెంబర్ సలీం పాల్గొన్నారు. మోదాలో వైఎస్సార్‌సీపీ నాయకుల ఆధ్వర్యంలో 15 అడుగుల ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు.

గోరంట్ల: మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప నేతృత్వంలో గుమ్మయ్యగారిపల్లి సర్కిల్ వద్ద సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పాలే జయరాంనాయక్, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి, జిల్లా సహకార బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకరరెడ్డి, పట్టణ కన్వీనర్ ధనుంజయరెడ్డి, జిల్లా కో-ఆప్షన్ సభ్యులు డాక్టర్ బాషా, సచివాలయ మండల కన్వీనర్ సమరసింహారెడ్డి పాల్గొన్నారు. సత్యసాయి జిల్లా 1998 యంటీఎస్ ఉపాధ్యాయులు ముఖ్యమంత్రి జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

రొద్దం: మండల పార్టీ కన్వీనర్ బోయ తిమ్మయ్య ఆధ్వర్యంలో మండల నాయకులు కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ చంద్రశేఖర్, స్థానిక సర్పంచ్ రూప, స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ బి.నారాయణరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ కలిపి శ్రీనివాసులు, సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు మారుతిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఆర్‌ఏ రవిశేఖర్‌రెడ్డి, రొద్దం సింగిల్ విండో చైర్మన్ లక్ష్మీనారాయణరెడ్డి, జిల్లా కమిటీ రాజ్ గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

పెనుకొండ రూరల్: మండలంలోని చంద్రగిరి, వెంకటగిరిపాళ్యం, మునిమడుగు, తిమ్మాపురం ,మావటూరు గ్రామాల్లో జరిగిన వేడుకల్లో ఆదినారాయణ, చంద్రానాయక్, డీలర్ నారాయణస్వామి, రెడ్డప్ప, నారాయణస్వామి, మహేంద్ర పాల్గొన్నారు.

మడకశిరరూరల్: రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ డాక్టర్ నళిని నాయకులతో కలిసి తులసీధామ వృద్ధాశ్రమంలో వృద్ధుల మధ్య కేక్ కట్ చేశారు. అనంతరం వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. 175 స్థానాల్లో వైఎస్సార్‌సీపీ విజయ సాధించి సీఎంగా వైఎస్ జగన్ కావాలని వేణుగోపాలస్వామికి పూజలు నిర్వహించారు. కదిరేపల్లి క్రాస్ వద్ద సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం చేసి కేక్‌కట్ చేసి పంచిపెట్టారు.

అగళి: అగళి బస్టాండ్ వద్ద వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి, అన్నదానం చేశారు.

అమరాపురం: అమరాపురంలోని వైఎస్సార్ సర్కిల్ వద్ద మండల కన్వీనర్ త్రిలోక్‌నాథ్, ఎంపీపీ ఈరన్న, జడ్పీటీసీ సభ్యురాలు స్వారక్క ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. కుంచిటి వక్కలిగ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు వీరక్యాతరాయప్ప, లక్ష్మీదేవి, క్రిష్టియన్ ఫైనాన్స్ డైరెక్టర్ సుందర్‌రాజు, వైస్ ఎంపీపీ క్రిష్ణమూర్తి, జేసీఎస్ ఇంచార్జ్ శ్రీనివాసరెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు నారాయణ పాల్గొన్నారు.

రొళ్ల/గుడిబండ: మండల వ్యాప్తంగా గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యుడు అనంతరాజు, ఎంపీపీ కవిత, రొళ్ల సర్పంచ్ రామలక్ష్మమ్మ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరసింహారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ నాగేంద్ర వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



సోమందేపల్లి: అన్నదానం చేస్తున్న రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ పొగాకు రామచంద్ర



సోమందేపల్లిలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు,



గుడిబండలో స్వీట్లు పంచుతున్న దృశ్యం



రొళ్లలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు అనంతరాజు, పార్టీ శ్రేణులు



అమరాపురంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

పాఠశాల తనిఖీ

మడకశిరరూరల్: ఆర్ అనంతపురం ప్రాథమికోన్నత పాఠశాలను గురువారం ఎంఈఓ నరసింహమూర్తి తనిఖీ చేశారు. విద్యా ప్రగతి, మధ్యాహ్న భోజనం అమలు తీరును విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని ఏజెన్సీ నిర్వాహకులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు.

25న వాహనాల వేలం

మడకశిర: స్థానిక సెబ్ స్టేషన్ వద్ద వివిధ కేసుల్లో పట్టుబడిన వివిధ వాహనాలను ఈనెల 25న ఉదయం 10 గంటలకు బహిరంగ వేలం వేయనున్నట్లు సెబ్ సీఐ భార్గవ్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. వాహనాలకు ముందుగానే నిర్ణయించిన ధరలో 10 శాతం డిపాజిట్ చేసి వేలంపాటలో పాల్గొనాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహనం

హిందూపురం టౌన్: ఉప రాష్ట్రపతిని అవహేళన చేసిన కాంగ్రెస్ పార్టీ ఎంపీల తీరును నిరసిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో గురువారం ఆపార్టీ నాయకులు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మతో ర్యాలీ చేసి గురునాథ్ సర్కిల్ వద్ద దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కేవీ చలపతి, రమేష్‌రెడ్డి, అమర్‌దేవేంద్ర, ఆదర్శ్, నగేష్, రవితేజారెడ్డి, భాగ్యలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన

గుడిబండ: మండల కేంద్రంలోని ఎఫ్‌పీఓ కార్యాలయంలో గురువారం క్షేత్ర దినోత్సవం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఏ పీడీ నరసయ్య ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు. ఏపీమాస్ క్లెమైట్ స్మార్ట్ విలేజ్ ప్రాజెక్ట్ తరపున చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. ఎఫ్‌పీఓ సిబ్బంది, ఏరువాక డైరెక్టర్ రామసుబ్బయ్య, ఏఓ వీరనరేష్, డైరెక్టర్లు, రైతు సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కౌశల్ పోటీలకు ఎంపిక

పరిగి: మండలంలోని ధనాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి సైన్స్ ప్రతిభాన్వేషణ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిర్మయి తెలిపారు. గురువారం విద్యార్థులు స్వాతి, మంజులను స్థానిక పాఠశాలలో అభినందించారు. ఇటీవల శ్రీసత్యసాయి జిల్లా కొత్త చెరువులో జరిగిన రాష్ట్ర స్థాయి సైన్స్ ప్రతిభాన్వేషణ పోటీల్లో భాగంగా కౌశల్-2023 జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొన్న స్వాతి, మంజుల ప్రతిభ కనబరిచారు. పర్యావరణ హిత జీవన శైలి, ఇస్రో ప్రస్తానంపై పోస్టర్లను ప్రదర్శించారు. దీంతో వీరిద్దరూ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పీడీ మహేష్‌దీపక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

మడకశిర, పెనుకొండ, హిందూపురం నియోజకవర్గాల్లోని ప్రభుత్వ బడుల్లో చదువుతున్న 8వ తరగతి విద్యార్థులకు అధికారులు, ప్రజాప్రతినిధులు గురువారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యావ్యవస్థలో సమూల మార్పులను తీసుకువచ్చి విద్యారంగంపై చెరగని ముద్ర వేశారని మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, వైఎస్సార్‌సీపీ మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. హిందూపురంలో విద్యార్థులు 'హ్యాపీ బర్త్ డే జగన్ మామయ్యా' అంటూ బోర్డును ప్రదర్శించి సీఎంకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. – సాక్షినెట్‌వర్క్‌



అమరాపురం మండలం వలసలో థ్యాంక్యూ సీఎం అంటూ ప్లకార్డులతో ప్రదర్శిస్తున్న విద్యార్థులు

విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి

రొద్దం: మండల కేంద్రంలోని ఎంజేపీ బాలుర కురుకుల పాఠశాలలో గురువారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. మండలంలోని 11 ప్రభుత్వ, ప్రైవేట్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నట్లు యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి నరేష్ తెలిపారు. పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఎంఈఓ జయభాస్కర్ చేతులమీదుగా బహుమలు, గర్తింపు పత్రాలు అందజేశారు. గెలుపొందిన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గోపాల్, జెవీవీ జిల్లా కార్యదర్శి హరి, మండల కన్వీనర్ ప్రకాష్ పాల్గొన్నారు.

పెనుకొండ: శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించుకుని విద్యార్థులు గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఎంఈఓలు చంద్రశేఖర్, సుధాకర్ పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురువారం మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. మూఢ నమ్మకాలను నిర్మూలించడానికి జేవీవీ నిర్వహించే చెకుముకి టాలెంట్ పరీక్ష ఎంతో దోహదం చేస్తుందన్నారు. పోటీల్లో 13 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

మడకశిర: ప్రతి విద్యార్థి శాస్త్రవేత్తగా ఎదగాలని ఎంఈఓ-2 నరసింహమూర్తి కోరారు. గురువారం పట్టణంలోని సరస్వతీ విద్యామందిరం పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ జరిగింది. టెస్ట్‌లో రేకులకుంట ఉన్నత పాఠశాల విద్యార్థులు, కదిరేపల్లి సెయింట్ ఆన్స్ స్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరచి జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్‌కు ఎంపికయ్యారు. విద్యార్థులకు బహుమతులు అందించారు. జేవీవీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, మండల అధ్యక్ష కార్యదర్శులు రమేష్, మారుతిప్రసాద్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం

పావగడ: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే తన ధ్యేయమని ఆగ్నేయ ఉపాధ్యాయుల క్షేత్రం విధాన సభ ఎమ్మెల్సీ వై ఏ నారాయణస్వామి భరోసా ఇచ్చారు. స్థానిక స్వామి వివేకానంద కళాశాలలో గురువారం నిర్వహించిన ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపి తరపున పోటీ చేస్తున్నానని ఈ సారి కూడా తనను గెలిపించాలని అభ్యర్థించారు. పొలిటికల్ సైన్స్ అధ్యాపకుడు కోటె నాగరాజు, విధాన పరిషత్ సభ్యుడు చిదానందగౌడ, తాలూకా బీజేపీ అధ్యక్షుడు రవిశంకరనాయక్, నేత డా జి వెంకట్రామయ్య పాల్గొన్నారు.

'హంద్రీనీవా నీటితో చెరువులు నింపాలి'

హిందూపురం అర్బన్: హంద్రీనీవా ప్రాజెక్ట ద్వారా గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి మడకశిర బ్రాంచ్ కెనాల్ ద్వారా పెనుకొండ, హిందూపురం, మడకశిర నియోజకవర్గాల్లోని అన్ని చెరువులను నీటితో నింపాలని అనంతపురంలోని నీటిపారులదల శాఖ చీఫ్ ఇంజినీర్ శ్రీనివాసరెడ్డికి గురువారం వినతిపత్రం అందజేసినట్లు జలసాధన సమితి అధ్యక్ష, కార్యదర్శులు రాంకుమార్, శ్రీనివాసులు తెలిపారు. చీఫ్ ఇంజినీర్ సానుకూలంగా స్పందించారన్నారు. కార్యక్రమంలో ఓపీడీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేంద్ర కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి ప్రకాష్, రైతుకూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రభాకర్, నాగరాజు, కృష్ణ వీరన్న పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ

పావగడ: స్థానిక సేవాశ్రమంలో స్వామి జపానంద సుమారు 50 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.